సాక్షి
సూర్యాపేట
గురువారం । 23 । ఫిబ్రవరి । 2023



తెలంగాణ వైపు చూస్తున్నాయి
అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు తెలంగాణ వైపు చూస్తున్నాయని శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి అన్నారు.
- 8లో



మట్టపల్లిలో నిత్యకల్యాణం
మట్టపల్లి దేవాలయంలో నిత్యకల్యాణాన్ని బుధవారం అర్చకులు విశేషంగా నిర్వహించారు.
- 8లో

గరిష్టం/కనిష్టం
37°/19°

వాతావరణం
ఆకాశం నిర్మలంగా ఉంటుంది
మధ్యాహ్నం ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది

న్యూస్‌రీల్

రేపు ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్ మేళా

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 24న ఉదయం 11 గంటలకు సమీకృత కలెక్టరేట్‌లోని ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సామ మాధవరెడ్డి తెలిపారు. ఈమేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ జాబ్‌మేళాలో సుకృతి ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్, వీవింగ్స్ మ్యాన్ పవర్ సొల్యూషన్, హెచ్‌వన్ హెచ్‌ఆర్ సొల్యూషన్ కంపెనీలు పాల్గొంటాయని పేర్కొన్నారు. 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి 10వ తరగతి ఆపై విద్యార్హతలు కలిగిన వారు ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలు, ఒక సెట్ జిరాక్స్ కాపీలు, ఒక పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోతో జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో హాజరుకావాలని కోరారు. పూర్తి వివరాలకు సుకృతి ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ మేనేజర్ 9573381973, వీవింగ్స్ మ్యాన్ పవర్ సొల్యూషన్ మేనేజర్ 9848275443, హెచ్‌వన్ హెచ్‌ఆర్ సొల్యూషన్ మెనేజర్ 9866716539 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఖైదీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలి



జైళ్లశాఖ డీఐజీ మురళి బాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సూపరింటెండెంట్ మంగ్తా

హుజూర్‌నగర్: జైలులో ఉన్న ఖైదీలకు అన్ని సౌకర్యాలు అందేలా అధికారులు చూడాలని జైళ్ల శాఖ డీఐజీ ఎన్. మురళి బాబు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ సబ్ జైల్‌ను జిల్లా సబ్‌జైల్ అధికారి శోభన్ బాబుతో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలులో ఖైదీలకు అందించే ఆహారం, రికార్డులను పరిశీలించారు. ముద్దాయిలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జైల్ సూపరింటెండెంట్ మంగ్తా, హెడ్ వార్డర్ సీతయ్య, జైలు సిబ్బంది పాల్గొన్నారు.


కనీస సామర్థ్యాలు పెంపొందించాలి



కేజీబీవీలో విద్యార్థులతో మాట్లాడుతున్న మానిటరింగ్ టీం సభ్యులు

పెన్‌పహాడ్: విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించాలని ఎఫ్‌ఎల్‌ఎన్‌పీ (ఫండమెంటల్ లిటరసీ న్యూమరసీ ప్రోగ్రాం) స్టేట్ మానిటరింగ్ టీం సభ్యులు మంగారెడ్డి, సైదిరెడ్డి కోరారు. బుధవారం మండలంలోని సీతారాంపురం, జల్మాలకుంట తండా ప్రాథమిక పాఠశాలలను సందర్శించి తొలిమెట్టు కార్యక్రమాన్ని పరిశీలించారు. తరగతి గది బోధన ఎలా ఉంది, సోపానాలు అమలు జరుగుతున్న తీరు, టీఎల్‌ఎం ఉపయోగించే తీరు, తెలుగు, ఆంగ్లం, గణితం సబ్జెక్టుల్లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. తరగతి గది బోధన ఇంకాకొంత మెరుగ్గా జరగాలని సూచించారు. విద్యార్థుల రాత పుస్తకాలు, నిర్వహించిన ఫార్మేటివ్ టెస్టులు, బేస్ లైన్ పరీక్ష ఫలితాలను పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. పర్యవేక్షణలో భాగంగా మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలను సందర్శించారు. కార్యక్రమంలో ఎంఈఓ నకిరేకంటి రవి, కేజీబీవీ ఎస్‌ఓ ఆసియా జబీన్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీల్లో సాధారణ కాన్పులు అయ్యేలా చూడాలి



తిరుమలగిరి పీహెచ్‌సీలో సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా ప్రోగ్రాం అధికారి కిరణ్

తిరుమలగిరి (తుంగతుర్తి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ కాన్పులు అయ్యేలా వైద్య సిబ్బంది చూడాలని జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా ప్రోగ్రాం అధికారి కిరణ్ కోరారు. మంగళవారం తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో మాట్లాడారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి మల్లెల వందన, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, రేణుక, రమాదేవి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

• యాదాద్రిలో ధ్వజారోహణం, భేరీ పూజ



యాదాద్రి బ్రహ్మోత్సవాల్లో బుధవారం ధ్వజారోహణం కార్యక్రమంలో గరుడపటానికి పూజలు చేస్తున్న అర్చకులు



రాత్రి నిర్వహించిన భేరీ పూజలో డోలు వాయిస్తున్న ఆలయ ప్రధానార్చకుడు

ఆటోమేటిక్ కట్

- వ్యవసాయ మోటార్లకు ఆటోమేటిక్ స్టార్టర్ల తొలగింపు
- కరెంటు ఆదాకు విద్యుత్ శాఖ చర్యలు
- రైతులకు అవగాహన కల్పించి తొలగిస్తున్న అధికారులు
- కర్షకుల నుంచి తీవ్ర వ్యతిరేకత

భానుపురి (సూర్యాపేట) : తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ ఆదాపై దృష్టిసారించింది. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత సింగిల్ ఫేజ్‌తో పాటు వ్యవసాయానికి 24 గంటల పాటు విద్యుత్ అందిస్తోంది. దీంతో క్షేత్రస్థాయిలో కరెంటు వృథా అవుతున్నట్లు అధికారులు గుర్తించారు. విద్యుత్ డిమాండ్ పెరుగుతుండడం.. మార్కెట్లో పవర్ రేటు అధికంగా ఉండడంతో కొనుగోళ్ల కంటే వృథాను అరికడితే.. కోతలు లేకుండా సరఫరా చేయొచ్చన్న అంచనాకు వచ్చింది. ఈ నేపథ్యంలో వ్యవసాయ కనెక్షన్లకు ఉన్న ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలని నిర్ణయించింది. దీనిపై రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తోంది.



తిరుమలగిరిలో తొలగించిన స్టార్టర్లతో సిబ్బంది (ఫైల్)

రెండు డివిజన్ల పరిధిలో విద్యుత్ కనెక్షన్ల వివరాలు..

కనెక్షన్లు	సూర్యాపేట	హుజూర్‌నగర్
వ్యవసాయ కనెక్షన్లు	62.827	77.722
గృహ కనెక్షన్లు	1.37.572	1.74927
వాణిజ్య...	17.633	30.641
పరిశ్రమలు..	1.611	1.778
వీధి దీపాలు...	1.973	2.380
వాటర్ వర్క్స్..	1.212	1.339
ఇతర కనెక్షన్లు	703	1.165

రైతుల ఆగ్రహం
కరెంటు, నీటిని ఆదా చేయాలంటూ వ్యవసాయ మోటార్లకు ఉన్న స్టార్టర్లను విద్యుత్ అధికారులు తొలగించడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చెబుతున్న 24 గంటల కరెంటు ఏ గ్రామంలోనూ అమలవుతున్న దాఖలాలు కనిపించడం లేదు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో సరఫరా అవుతోంది. ఉదయం ఐదు ఆరు గంటలు, రాత్రి వేళల్లో మూడు నాలుగు గంటల పాటు అది కూడా పోతూ వస్తూ సరఫరా అవుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగిస్తే రైతాంగం పంటలను కాపాడుకునేందుకు పొలాల వద్దనే పడిగాపులు కాయాల్సిన పరిస్థితి రానుంది. యాసంగి కావడం.. ఇప్పుడిప్పుడే ఎండలు ముదురుతున్న సమయంలో నీటి అవసరం పంట పొలాలకు అధికంగా ఉంటుంది. ఈ క్రమంలో అధికారుల నిర్ణయంపై రైతాంగం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

1.40 లక్షల వ్యవసాయ కనెక్షన్లు
జిల్లాలో సూర్యాపేట, హుజూర్‌నగర్ విద్యుత్ శాఖ డివిజన్లు ఉన్నాయి. వీటి పరిధిలో1.40 లక్షల వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. రైతాంగం ఆటోమెటిక్ స్టార్టర్లతోనే తమ వ్యవసాయ పంపుసెట్లను వినియోగిస్తోంది. విద్యుత్ పొదుపు చర్యల్లో భాగంగా వ్యవసాయ మోటార్లకు ఉన్న ఆటోమెటిక్ స్టార్టర్లు తొలగించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. దీంతో రంగంలోకి దిగిన సిబ్బంది విద్యుత్ డిమాండ్ అధికంగా ఉన్న ప్రాంతాలను ఎంపిక చేసి రైతులకు నచ్చజెప్పి ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగిస్తున్నారు.

తొలగింపు నిర్ణయం సరైంది కాదు



24 గంటల పాటు వ్యవసాయానికి కరెంటు ఇవ్వడం లేదు. కేవలం పది గంటలు మాత్రమే ఇస్తున్నారు. అది కూడా అరగంటకోసారి పోయి వస్తోంది. ఈ ఎండా కాలం మేము వేసుకున్న పంటలకే నీరు సరిపోని పరిస్థితి ఉంది. నీరు, కరెంటును వృథా ఎక్కడ చేస్తాం. వ్యవసాయ మోటార్లకు ఆటోమెటిక్ స్టార్టర్ల తొలగింపు నిర్ణయం సరైంది కాదు. వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి.
– మూల భాస్కర్ రెడ్డి, రైతు, తిరుమలగిరి

విద్యుత్ సిబ్బందికి సహకరించాలి



రైతులు విద్యుత్, నీటిని పొదుపుగా వాడుకోవాలి. చాలా వరకు రైతులు విద్యుత్‌ను ఎక్కువగా వృథా చేస్తున్నారు. ఆటోమెటిక్ స్టార్టర్ల వల్ల విద్యుత్, నీరు వృథా అవుతోంది. వ్యవసాయ మోటార్లకు రైతులు ఏర్పాటు చేసుకున్న ఆటోమెటిక్ స్టార్టర్లను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తొలగిస్తున్నాం. గ్రామాల్లో విద్యుత్ సిబ్బంది రైతులకు అవగాహన కల్పించి తొలగించే ప్రక్రియ చేపడుతున్నాం. రైతాంగం సహకరించాలి.
– శ్రీనివాస్, విద్యుత్ శాఖ డీఈ, సూర్యాపేట

మేళ్లచెరువులో ఎద్దుల పోటీలకు స్టేడియం నిర్మిస్తాం

- విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి



ఎద్దుల పోటీల్లో విజేతకు బుల్లెట్ తాళం అందిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి , చిత్రంలో ఎంపీ, ఎమ్మెల్యేలు

మేళ్లచెరువు : మేళ్లచెరువులో ఎద్దుల పోటీల నిర్వహణకు దేశంలోనే తొలిసారిగా స్టేడియం నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి హామీ ఇచ్చారు. మండలకేంద్రంలోని శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి జాతరలో కొనసాగుతున్న ఎద్దుల పోటీలను బుధవారం ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యేలు సైదిరెడ్డి, గాదరి కిశోర్‌కుమార్‌తో కలిసి తిలకించారు. అనంతరం ఎద్దుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లక్షల మంది పాల్గొనే జాతర కోసం తనవంతుగా దేవాలయం వద్ద కోనేరు నిర్మిస్తామని చెప్పారు. ఈ పోటీల్లో తెంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి రైతులు తమ కోడెలను పోటీలకు తీసుకువస్తుంటారని పేర్కొన్నారు. ఈ పోటీలకు వచ్చే వారికి భోజనం, వసతి సౌకర్యాలు కల్పించిన దాతలు, నాయకులను మంత్రి అభినందించారు. సబ్‌జూనియర్ విభాగం ఎద్దుల పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన పెరమళ్ల శివకృష్ణ యాదవ్‌కు బుల్లెట్ తాళాలను మంత్రి అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకర్‌రెడ్డి, దేవాలయ చైర్మన్ వల్రా వెంకటరెడ్డి, ఇమ్రాన్, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జాతీయ స్థాయికబడ్డీ పోటీలు
మేళ్లచెరువు కేంద్రంలోని శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాల సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు బుధవారం రెండో రోజు కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యేలు సైదిరెడ్డి, గాదరి కిశోర్‌కుమార్‌కలిసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం కొదిసేపు కబడ్డీ పోటీలను తిలకించారు.

• కవలల దినోత్సవం



కోదాడ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో కవలలతో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

స్టార్టర్ల తొలగింపును రైతులు అడ్డుకోవాలి

ఆత్మకూర్-ఎస్(సూర్యాపేట): స్టార్టర్లు తొలగించడానికి వచ్చే అధికారులను రైతులు అడ్డుకోవాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇస్తామని అసెంబ్లీలో చెప్పిన ప్రభుత్వం పది గంటలు కూడా ఇవ్వడం లేదని, రైతులు వాడుతున్న ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించి వారిని కష్టాలపాలు చేయాలని చూస్తోందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పందిరి రామిరెడ్డి , పీఏసీఎస్ డైరెక్టర్ ఎండి అస్లం, గడ్డం శ్రీనివాస్ రెడ్డి ,చందు, మల్లయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

దశ లేని 'దిశ'

- దిశ కమిటీ సమావేశం నిర్వహించక రెండేళ్లు
- కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో తీవ్ర జాప్యం
- పట్టింపులేని అధికారులు



దిశ సమావేశంలో పాల్గొన్న మంత్రి, ఎంపీలు (ఫైల్)

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : కేంద్ర ప్రభుత్వ పథకాల జిల్లా అభివృద్ధి, సమన్వయ – పర్యవేక్షణ (దిశ) కమిటీ సమావేశం ఏడాదికి ఒకసారి కూడా నిర్వహించడంలేదు. ఏడాదిలో ప్రతీ మూడు, ఆరు నెలలకు దీనిని నిర్వహించాల్సి ఉంది. కరోనా కాలం కొంత అడ్డంకులు సృష్టిస్తే తర్వాత జిల్లా అధికారులు దిశ కమిటీ సమావేశం నిర్వహణలో జాప్యం చేశారు. ఎంపీగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గెలుపొందిన తర్వాత ఇప్పటి వరకు కేవలం ఒక్కసారి మాత్రమే సమావేశం నిర్వహించారు. 2020 సెప్టెంబర్ 13న చివరి దిశ కమిటీ సమావేశం జరగ్గా.. ఇప్పటి వరకు మళ్లీ నిర్వహించనే లేదు. వాస్తవానికి అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు కేంద్ర ప్రభుత్వ నిధులు జిల్లాకు వస్తుంటాయి. ఈ దిశ కమిటీ సమావేశంలో జిల్లాకు అందిన నిధులు, వాటితో చేపట్టిన పనులు చర్చించి, తదుపరి అవసరాలకు ప్రతిపాదనలు పంపించాల్సి ఉంటుంది. ఇక ఈ సమావేశం రెండేళ్లుగా నిర్వహించకపోవడంపై విమర్శలు వస్తున్నాయి.

సమావేశంలో చర్చకు వచ్చేవి..
దిశ కమిటీ సమావేశంలో ఈజీఎస్, దీనదయాళ్ అంత్యోదయ యోజన, దీనదయాళ్ గ్రామీణ కౌసల్యయోజన, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, జాతీయ సామాజిక భద్రత పథకం, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన, స్వచ్ఛభారత మిషన్, జిల్లా గ్రామీణ మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం, ప్రధానమంత్రి కృషి సంచయి యోజన, డిజిటల్ ఇండియా, భూరికార్డుల కంప్యూటరీకరణ, దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి యోజన, శ్యాంప్రసాద్ ముఖర్జీ అర్బన్ మిషన్, నేషనల్ హెరిటేజ్ సిటీ డెవలప్‌మెంట్ అండ్ అగ్మెంటేషన్ యోజన, స్మార్ట్‌సిటీ మిషన్, ఉద్యోగ డిస్కం యోజన(ఉదయ్), ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం), సర్వ శిక్ష అభియాన్, ఐసీడీఎస్, మధ్యాహ్న భోజన పథకం, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, జల్‌మార్గ్ వికాస్ ప్రాజెక్టు, ప్రధానమంత్రి కౌసల్ వికాస్ యోజన, డిజిటల్ ఇండియా, ఇంటర్‌నెట్ సేవా కేంద్రాలు తదితర కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరు, ఆయా ప్రభుత్వ శాఖలపై సమీక్షించాల్సి ఉంటుంది. ఇవి కాకుండా యువజన, క్రీడల అభివృద్ధి, టెలికం, రైల్వే, కేంద్రీయ విద్యాలయ, నవోదయ విద్యాలయాలు తోపాటు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ఆయా ప్రభుత్వ శాఖల కార్యక్రమాలపైన కూడా సమావేశంలో చర్చించి తగిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది.

సంక్షేమ పథకాల్లో సమస్యలకు పరిష్కారం
అయితే ఢిల్లీస్థాయిలో వచ్చే పనులు, నిధుల విషయంలో అభివృద్ధి, సంక్షేమపథకాల పనులు ప్రతిపాదన విషయంలో జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షల ద్వారా ఎంపీలకు అందిస్తే కేంద్ర స్థాయిలో కొంత పర్యవేక్షణ జరిపి సమస్యల పరిష్కారానికి అవకాశం ఉంటుంది. దిశ కమిటీ సమావేశాలు క్రమం తప్పకుండా జరిగితే జిల్లాకు కూడా అదేస్థాయిలో నిధులు సత్వరం మంజూరయ్యే అవకాశం ఉంటుంది. ఉన్నతస్థాయి ఆదేశాల మేరకు అధికారులు ప్రతిపాదనలు పంపుతున్నా, ఏళ్లతరబడి అవి పెండింగ్‌లో ఉండడం, వాటిని ఢిల్లీస్థాయిలో పర్యవేక్షణ చేయకపోవడంతో జాప్యం అవుతున్నాయి. పర్యాటకం, దేవాలయాల అభివృద్ధి, జలరవాణాతో పాటు ఇతర సంక్షేమ పథకాలు కూడా దిశ కమిటీ సమావేశంలో చర్చించి అందుకు అనుగుణంగా ప్రతిపాదనలు పంపితే జిల్లా అభివృద్ధికి అదనంగా నిధులు లభించే అవకాశం ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ పథకాలపైన క్షేత్రస్థాయిలో అధికారులకు, స్థానిక సంస్థల ప్రతినిధులకు అవగాహన లేకపోవడంతో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. జిల్లాలో ఇప్పటికైనా క్రమంతప్పకుండా దిశ కమిటీ సమావేశాలు నిర్వహించి లోటుపాట్లు సరిదిద్దితే జిల్లా అభివృద్ధిలో ముందడగులు వేసే అవకాశం ఉంటుంది.

గిరిజనుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

- సీఎం కేసీఆర్ గిరిజన పక్షపాతి
- గిరిజన, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్
- హుజూర్‌నగర్‌లో బంజారా భవన్ ప్రారంభోత్సవం

హుజూర్‌నగర్: గిరిజనుల అభ్యున్నతే తెలంగాణ సర్కారు ధ్యేయం అని రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ నిధులు రూ.1.50 కోట్లతో హుజూర్‌నగర్‌లో నిర్మించిన బంజారా భవన్‌ను ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం భోగ్ బండార్ పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గిరిజన పక్షపాతి అని, రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జయంత్యుత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా గిరిజనుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. గిరిజన ఆవాసాలకు రూ. 2వేల కోట్లతో రోడ్లు మంజూరు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 38 గిరిజన భవనాలను నిర్మించుకున్నామని చెప్పారు. హైదరాబాద్ నడిబొడ్డున సంత్ సేవలాల్ మహారాజ్ పేరుతో బంజారా భవన్ ను నిర్మించి గిరిజనుల ఆత్మగౌరవాన్ని సీఎం మరింత పెంచారని ఆమె కొనియాడారు. తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్ది, మా తండాలో మా రాజ్యం అనే గిరిజనుల చిరకాల కోరికను నెరవేర్చిన ఘనత సీఎందే అని పేర్కొన్నారు. నూతన గ్రామపంచాయతీ భవనాలకు ఒక్కో భవనానికి రూ .20 లక్షల చొప్పున కేటాయించారని, సూర్యాపేట జిల్లాలో ఉన్న 475 గ్రామపంచాయతీల్లో 58 గిరిజన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తొలుత మంత్రికి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బంజరా నాయకులు ఘన స్వాగతం పలికారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమెను శాలువా, పూలమాలలతో సత్కరించారు. స్థానికులతో కలిసి మంత్రి భోజనం చేశారు. మంత్రి రాక సందర్భంగా గిరిజన మహిళల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్‌లు అర్చన రవి, జయబాబు, జెడ్పీటీసీలు కొప్పుల సైదిరెడ్డి, జగన్ నాయక్, ఎంపీపీలు పార్వతి, సుజాత, కె. వెంకటరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు జె. నాగేశ్వరరావు, శ్రీలత, సంత్ సేవాలాల్ కమిటీ కన్వీనర్లు చంద్రమౌళి, నవీన్ నాయక్, ఆర్డీఓ వెంకారెడ్డి పాల్గొన్నారు .

మేళ్లచెరువు శివాలయంలో మంత్రి పూజలు
మేళ్లచెరువు : మండలకేంద్రంలోని శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభుశంభులింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాల్లో స్త్రీ,శిశుసంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ బుధవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు స్వామి వారి ఆశీర్వచనాలు అందించి శాలువా, మెమొంటో తో సత్కరించారు. అనంతరం జాతీయ స్థాయి ఎద్దుల పోటీలను తిలకించారు. ఆమె వెంట ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, సర్పంచ్ శంకర్‌రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ వల్రా వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.



హుజూర్‌నగర్ : భోగ్ బండార్ పూజల్లో మంత్రి సత్యవతి రాథోడ్, చిత్రంలో ఎంపీ లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే సైదిరెడ్డి

పనుల నిర్వహణలో నాణ్యత పాటించాలి

- కలెక్టర్ వెంకట్రావు

మునగాల(కోదాడ): జిల్లా వ్యాప్తంగా మనఊరు -మనబడి పథకం కింద చేపట్టిన పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని మాధవరంలో ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో చేపట్టిన పనులను పరిశీలించారు. మనవూరు-మనబడి పనుల వివరాలను ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యతో పాటు మన ఊరు -మన బడి పనులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని ఎక్కడ కూడా రాజీ పడకుండా మార్గదర్శకాలకు లోబడి పనులను పూర్తిచేయాలని సూచించారు. అనంతరం తరగతి గదులను కలియదిరిగారు. విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా గుణాత్మకమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని సూచించారు.



తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటిస్తున్న కలెక్టర్ వెంకట్రావు

వికలాంగులకు అసౌకర్యం కలిగించొద్దు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : వివిధ సమస్యలపై కలెక్టరేట్‌కు వచ్చే వికలాంగులకు ఎలాంటి అసౌకర్యం కలిగించొద్దని, వారి వాహనాలతో నేరుగా కలెక్టరేట్ లోపలికి అనుమతించాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావు బుధవార ఒక ప్రకటనలో సూచించారు. కలెక్టరేట్‌కు వచ్చే వికలాంగులు వాహనాలు లోపలికి అనుమతి లేక ఇబ్బందులు పడుతున్న అంశంపై 'అనాలోచిత నిర్ణయం... వికలాంగులకు ఇబ్బంది' శీర్షికన సాక్షిలో ప్రచురితమైన వార్తకు కలెక్టర్ స్పందించారు. వికలాంగుల వాహనాలు నేరుగా కలెక్టరేట్ ప్రధాన గేటు వరకు అనుమతిస్తామని, ఇతరుల వాహనాలను మాత్రం కలెక్టరేట్‌కు ఎడమవైపున పార్కింగ్ చేసుకోవాలని పేర్కొన్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న హెచ్‌ఆర్ ప్రతినిధులు, నిర్వాహకులు

కోదాడ: కోదాడలో ఈ నెల 25న నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్విని యోగం చేసుకోవాలని మేళాలో పాల్గొంటున్న కంపెనీల హెచ్‌ఆర్ ప్రతినిధులు కోరారు. బుధ వారం కోదాడ పెరికభవన్ నిర్వాహకులతో కలిసి నిర్వహించిన సమావేశంలో మాట్లా డారు. 7వ తరగతి నుంచి ఇంజనీరింగ్, పీజీ చదివిన వారందరికీ ఈ మేళాలో ఉద్యోగ అవ కాశాలు ఉంటాయని తెలిపారు. మేళాకు హాజరయ్యే వారికి అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నట్లు నిర్వాహకుడు కన్మంతరెడ్డి శశిధ ర్‌రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు 6 వేల మంది నిరుద్యోగులు తమ పేర్లను నమోదు చేసకు న్నారని, మరో రెండు మూడు రోజుల్లో ఈ సం ఖ్య 10 వేలకు చేరుకుంటుందని తెలిపారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారు 25న నేరుగా వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవ చ్చని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆధార్‌కార్డ్, ఐదు బయోడేటా ఫాంలు, విద్యార్హతలకు సం బంధించిన పత్రాలను తీసుకొని రావాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఆర్ ప్రతినిధులు మన్మోహన్, రామ్ చల్లా, రమాకాంత్‌రెడ్డి, కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏర్నేనిబాబు, డీసీసీబీ మాజీ చైర్మన్ పాండురంగారావు, వన పర్తి లక్ష్మీనారాయణ, అనంతగిరి జడ్పీటీసీ కొణతం ఉమ నాయకులు బోలిశెట్టి నాగేంద్ర బాబు, శ్రీనివాసరెడ్డి, పెండెం వెంకటేశ్వర్లు, తిపిరిశెట్టి రాజు పాల్గొన్నారు.

వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలి



జీవాలకు నట్టల నివారణ మందు వేస్తున్న పశువైద్యాధికారి

కోదాడరూరల్ : జీవాల్లో వ్యాధులు రాకుండా పెంపకందారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు సూచించారు. బుధవారం మండల పరిధిలోని గుడిబండలో పశువైద్య, సంవర్ధక శాఖ ఆధ్వ ర్యంలో జీవాలు, మేకలకు ఉచిత నట్టల నివార ణ మందులు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. జీవాలకు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈనట్టల నివారణ మందులు తాగిస్తే వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చన్నారు. అదే విధంగా పెంపకం దారులు వ్యాధుల పట్ల అవ గాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ నాగేంద్ర బాబు, డాక్టర్ సురేంద్ర పాల్గొన్నారు.

మట్టపల్లిలో నిత్య కల్యాణం

మఠంపల్లి: మట్టపల్లి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనరసింహస్వా మి నిత్య కల్యాణాన్ని బుధవారం అర్చకులు విశేషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిత్యపూజలు నిర్వహించారు. స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంక రించి ఎదుర్కోళ్ల మహోత్సవాన్ని సంవాదాన్ని రక్తికట్టించారు. అనంతరం కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక చైర్మన్ చెన్నూరు విజయ్ కుమార్ ,ఈఓ నవీన్, అర్చకులు లక్ష్మణాచార్యులు, పద్మనాభాచార్యులు,ఫణిభూష ణమంగాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి ,ఆం జనేయాచార్యులు పాల్గొన్నారు.

ధ్వజారోహణం.. భేరీ పూజ

- యాదాద్రిలో రెండో రోజుకు చేరిన బ్రహ్మోత్సవాలు

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ప్రధానాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఆధ్యా త్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి. బుధ వారం ఉదయం అగ్ని దేవుడికి ఆరాధన, హవనం.. గరుడ ఆళ్వారుడికి ఇష్ట నైవేద్యం.. ధ్వజపూజ.. రాత్రి సకల దేవతలకు ఇష్టమైన మేళతాళాలకు పూజ.. దేవతాహ్వానం వంటి కార్యక్రమాలతో యా దాద్రీశుడి బ్రహ్మోత్సవాలు రెండవ రోజుకు చేరా యి. గురువారం నుంచి అలంకార సేవలకు శ్రీలక్ష్మీ నరసింహస్వామి ముస్తాబుకానున్నాడు. ఉదయం, రాత్రి జరిగిన వేడుకల్లో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సం దీప్‌రెడ్డి, ఆలయ ఈఓ గీతారెడ్డి, అనువంశిక ధర్మ కర్త బి.నర్సింహమూర్తి పాల్గొన్నారు.



ధ్వజారోహణంలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ సదీప్‌రెడ్డి, ఈఓ గీతారెడ్డి, అనువంశిక ధర్మకర్త తదితరులు

ధ్వజపటం ఊరేగింపు

లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉదయం నిత్యా రాధనలు గావించిన అనంతరం ఉత్తర ప్రథమ ప్రాకార మండపంలోని యాగశాలలో యాజ్ఞీకులు హోమాధి పూజలు నిర్వహించారు. ఉదయం 11గం టలకు నిత్య పూర్ణాహుతి జరిపించారు. అనంతరం 11.13 ప్రత్యేక వస్త్రంపై తీర్చిదిద్దిన గరుడ ఆళ్వారుడి పటాన్ని, ప్రత్యేక పల్లకిపై ఉత్సవ మూర్తులను ఊరే గింపుగా ముఖ మండపంలోని ధ్వజస్తంభం వద్దకు తీసుకువచ్చారు. అనంతరం ఉత్సవ మూర్తులకు, ధ్వజ స్తంభం వద్ద గరుడ ఆళ్వారుడి ధ్వజ పటానికి ఆచార్యులు ప్రత్యేక పూజలు గావించారు. 11.31కి ధ్వజ స్తంభానికి గరుడ ఆళ్వారుడిని చిత్రించిన ధ్వజపటాన్ని కట్టి ఆగమ శాస్త్ర పద్ధతిలో పూజలు చేపట్టారు.11.36గంటలకు ఆచార్యులు రామానుజ కూటం నుంచి భాజాభజంత్రీలు, మేళతాళాలతో గరుడ ముద్దలను తీసుకుచ్చి ఉత్సవమూర్తులు, గరుడ్మంతుడి వద్ద పూజలు చేశారు. 11.51గంట లకు ధ్వజపటానికి హారతినిచ్చి, అనంతరం గరుడ ముద్దలను ధ్వజ స్తంభం పైకి ఎగురవేశారు. గరుడ ప్రసాదం తీసుకునేందుకు భక్తులు పోటీపడ్డారు.

సాయంత్రం..

సాయంత్రం నిత్య ఆరాధనల అనంతరం 6.30గం టలకు భేరీ పూజ నిర్వహించారు. దేవతాహ్వానం, హవనం జరిపించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా భేరీ పూజ, సకల దేవతలను ఉత్సవాలకు ఆహ్వానిం చే దేవతాహ్వానం వేడుక గావించారు. భేరీ ధ్వనిచే ఆయ రాగ తాళములతో, స్తోత్ర పాఠములతో దేవ తలను ఆహ్వానించు ప్రక్రియే భేరీ పూజ అని పేర్కొ న్నారు. ఉత్సవం నిర్వహించే రోజు ల్లో మంత్ర పూర్వకంగా దేవతలను ఆహ్వానించి పంచసూక్త పఠ నములతో ఆశీస్సులు అందజేసి వారిని సంతృప్తి పరిచేందుకు హవనము జరిపిస్తామని తెలిపారు.



ఆలయంలో దేవతాహ్వానం పూజ నిర్వహిస్తున్న ఆచార్యులు



గరుడముద్దలను ఎగురవేస్తున్న ప్రధానార్చకులు

సాంస్కృతిక వేదికకు ఫైబర్ సెట్టింగ్స్

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనర సింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మో త్సవాల్లో భాగంగా నిర్వహించే సాం స్కృతిక కార్యక్రమాలకు వేదికను అధికారులు సిద్ధం చేస్తున్నారు. ప్రధా నాలయానికి ఉత్తర దిశలో ఉన్న రథ శాల ముందు వైటీడీఏ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వ హించేలా వేదికను ఏర్పాటు చేయను న్నారు. ఇందుకు సంబంధించి హైద రాబాద్ నుంచి ఫైబర్ మెటీరియల్స్‌ను ఆర్కిటెక్చర్ ఆనంద్‌సాయి బుధవారం తీసుకువచ్చారు. వేదికకు ముందు ఫైబర్ మెటీ రియల్‌తో తయారు చేసిన దీప కన్యలు, ద్వార పాలకులు, యాళీ పిల్లర్లు, సింహాలను ఏర్పాటు చేయనున్నారు.



సాంస్కృతిక కార్యక్రమాల వేదిక కోసం తీసుకువచ్చిన ఫైబర్ విగ్రహాలు

యాదాద్రిలో నేటి నుంచి అలంకార సేవలు

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామికి ఏటా 11రోజుల పాటు బ్రహ్మోత్సవాల నిర్వహణతో యాదగిరిగుట్ట క్షేత్రం మహా పుణ్యక్షేత్రంగా విల సిల్లుతుంది. వైష్ణవ ఆలయాల్లో అలంకారోత్స వాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తారు. పంచ రాత్ర ఆగమ పద్ధతిలో జరిగే యాదగిరీశుడి ఉత్సవాలు ఏ రోజుకు ఆ రోజు ప్రత్యేకత సంత రించుకుంటాయి.

అలంకార, వాహన సేవలు ఇవే..

శ్రీలక్ష్మీనరసింహస్వామి వారు అలంకార ప్రియుడు కావడంతో ఆచార్యులు వార్షిక బ్రహ్మో త్సవాల్లో మూడవ నుంచి అలంకార సేవలను ప్రారంభిస్తారు. 23వ తేదీన ఉదయం మత్స్యావతార అలంకార సేవ, రాత్రి శేషవాహన సేవ, 24వ తేదీ ఉదయం వటపత్రశాయి అలం కార సేవ, రాత్రి హంసవాహన సేవ, 25వ తేదీ ఉదయం శ్రీకృష్ణాలంకారణం (మురళీకృ ష్ణుడు) సేవ, రాత్రి పొన్నవాహన సేవ, 26వ తేదీ ఉదయం గోవర్ధనగిరిధారి అలంకార సేవ, రాత్రి సింహ వాహన సేవ, 27వ తేదీ ఉదయం జగన్మోహిని అలంకార సేవ, రాత్రి అశ్వవాహన సేవలో స్వామివారి ఎదుర్కోలు ఉత్సవం, 28వ తేదీ ఉదయం శ్రీరామ అలంకార (హనుమంత వాహన సేవ), రాత్రి గజవాహన సేవలో తిరుక ల్యాణ మహోత్సవం, మార్చి 1వ తేదీ ఉదయం 11గంటలకు శ్రీమహావిష్ణు అలంకార గరుడ వాహన సేవతో అలంకార సేవలు ముగింపు. అదే రోజు రాత్రి దివ్య విమాన రథోత్సవం ఉం టుంది.

చివరి రెండు రోజులు ఇలా..

ఉత్సవాల్లో చివరి రెండు రోజులు సైతం విశేష పర్వాలను చేపడతారు. మార్చి 2వ తేదీన ఉదయం 10.30గంటలకు మహా పూర్ణాహుతి, చక్రతీర్థం, సాయంత్రం 6 గంటలకు శ్రీపుష్ప యాగం, దేవతోద్వాసన, దోపోత్సవాలను జరిపిస్తారు. 3వ తేదీన బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు ఉదయం 10గంటలకు స్వామివారికి అష్టోత్తర శతఘటాభిషేకం, రాత్రి 9గంటలకు శృ ంగార డోలోత్సవాన్ని నిర్వహించి ఉత్సవాలకు పరిసమాప్తి పలుకుతారు.

స్వామివారికి నిత్యపూజలు

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారికి నిత్య పూజలు సంప్రదాయంగా కొనసాగాయి. వేకువ జామునే ఆలయాన్ని తెరిచిన ఆచార్యులు స్వామిఅమ్మవార్లకు సుప్రభాతం, నిజాభిషేకం, సహస్ర నామార్చన వంటి పూజలు చేశారు. ఇక ముఖ మండపంలో ఉత్సవ మూర్తుల చెంత అష్టోత్తర పూజలను ఆచార్యులు గావించారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామి అమ్మవార్ల బ్రహ్మోత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలను సమర్పించారు. వనపర్తి జిల్లా కొత్త కోటకు చెందిన రాజేష్ క్రియేషన్స్‌కు సంబంధిం చిన నిర్వాహకులు మహంకాళి రాజేష్ - స్వేత దంపతులు మగ్గంపై నేసిన రూ.35వేల విలువ కలిగిన చేనేత పట్టు వస్త్రాలను ఆలయాధికారు లు, ఆచార్యులకు అందించారు.



పట్టు వస్త్రాలను సమర్పిస్తున్న భక్తులు

భక్తులకు ఉచిత వైద్యశిబిరం

స్వామివారి వార్షిక బ్రహ్మోత్స వాలకు, మొక్కులు తీర్చుకునేం దుకు వచ్చే భక్తులకు యాదగిరిప ల్లి పీహెచ్‌సీ వైద్యులు వంశీకృష్ణ, హరీష్‌ల ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. కొం డపైన బస్టాండ్ వద్ద, కొండ కింద కల్యాణ కట్ట సమీపంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.

కల్యాణ వేదిక మార్పు

- బ్రహ్మోత్సవ మండపంలో తిరు కల్యాణోత్సవం

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మో త్సవాల్లో భాగంగా ఈ నెల 28వ తేదీన జరిగే స్వామివారి తిరు కల్యాణోత్సవం వేదికను అధికారులు మార్పులు చేశారు. మొదటగా ఉత్తర దిశలోని రథశాల ఉన్న మాఢ వీధిలో నిర్వహించాలని నిర్ణయించారు. కాగా.. అక్కడ వైటీడీఏ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించనున్నారు. దీంతో అధికారులు ఉత్తర దిశలోని బ్రహ్మోత్సవ మండపంలో కల్యాణ వేడుకను నిర్వహించేం దుకు నిర్ణయం తీసుకున్నారు. సుమారు 3500 మంది కూర్చునే విధంగా గ్యాలరీ, మరో 8 వేల నుంచి 9వేల మం దికి పైగా భక్తులు కల్యాణాన్ని తిలకించేలా ఏర్పాట్లు చేస్తు న్నారు. ఉత్తర మాఢవీధి, క్యూకాంప్లెక్స్ పై భాగంలో ఉన్న ఖాళీ స్థలాల్లో భక్తులు కూర్చునే విధంగా ఏర్పాట్లు చేయను న్నట్లు అధికారులు తెలిపారు. తూర్పు రాజగోపురం ముం దు అలంకార సేవను అధిష్ఠించి పారాయణం పఠించే విధంగా వేంచేపు వేదికను సైతం ఏర్పాటు చేస్తున్నారు.



బ్రహ్మోత్సవ మండపం



ప్రధానాలయంలో స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో బారులుదీరిన భక్తులు

అంతర్జాతీయ సంస్థలు తెలంగాణ వైపు చూస్తున్నాయి

- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

కోదాడ: బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సం క్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై అంతర్జాతీయ సం స్థలు పెట్టుబడులు పెట్టేందుకు తెలంగాణ వైపు చూస్తున్నాయని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేం దర్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందుతున్న నగరంగా మారిందని పేర్కొ న్నారు. బుధవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం 2023-24 రాష్ట్ర బడ్జెట్‌లో సంక్షేమ, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. ప్రతిపక్షాలు అర్థం లేని విమర్శలు చేస్తున్నాయన్నారు. రైతులు అందరూ ప్రభుత్వానికి అండగా ఉన్నారన్నారు. బీఆర్‌ఎస్‌తో కేసీఆర్ దేశ దశ, దిశను మార్చడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొ న్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్య యాదవ్, ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఆయన కోదాడలో నూతనంగా నిర్మించిన లింగమంతుల దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు నివాసంలో ఆయ నను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భం గా మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శశీధర్‌రెడ్డి తదిత రులు ఆయనను సన్మానించారు.



మాట్లాడుతున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి

సింగిల్ పర్మిట్ విధానం అమలయ్యేలా చూడాలి

కోదాడఅర్బన్ : తెలుగు రాష్ట్రాల్లో సింగిల్ పర్మిట్ విధానం అమలయ్యేలా చూడాలని కోరుతూ లారీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామినేని శ్రీనివాసరావు బుధవారం కోదాడలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజే శారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ నేటికీ అమలు కాకపోవడంతో లారీ యజమానులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపో యారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి మండలి చైర్మన్ సానుకూలం గా స్పందించి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీయిచ్చారు.

పురుగుల మందు తాగిన మహిళ బ్రెయిన్ డెడ్

దేవరకొండ : పురుగుల మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళ బ్రెయిన్ డెడ్ అయ్యిం ది. ఈ ఘటన దేవరకొండలో ఆలస్యంగా బుధ వారం వెలుగులోకి వచ్చింది. సీఐ శ్రీనివాసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని చింతబావి గ్రామానికి చెందిన నోముల యాదమ్మ కుమార్తెను అదే గ్రామానికి చెందిన కదారి కొండల్‌కు ఇచ్చి ఆరేళ్ల క్రితం వివాహం జరిపించారు. వీరిరువురికి కుమార్తె జన్మించింది. డెలివరీ అనంతరం లక్ష్మికి ఆరోగ్య సమస్యలు తలెత్తి కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతోంది. దీంతో మనస్తాపానికి గురై ఈనెల 8న ఇంట్లో ఎవరూ లేనిసమయంలో పురుగుల మందు తాగిం ది. గమనించిన కుటుంబ సభ్యులు దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడినుంచి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతున్న క్రమంలో బ్రెయిన్ డెడ్ అయినట్లు తెలిపారు. ఈ మేరకు లక్ష్మి తల్లి యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

గెస్ట్ లెక్చరర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మునగాల: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలం గాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఇంగ్లిష్, కెమిస్ట్రీ, కామర్స్, కంప్యూటర్ సైన్స్, ఫిజికల్ డైరెక్టర్ సబ్జెక్టులలో ఆంగ్ల మాధ్య మంలో బోధించేందుకు పార్ట్‌టైమ్(గెస్ట్) ఉద్యో గాలకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దర ఖాస్తులు కోరుతున్నట్లు గిరిజన గురుకుల విద్యాల యాల సంస్థ నల్లగొండ రీజియన్ ప్రాంతీయ సమ న్వయాధికారి కె.లక్ష్మయ్య తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని ఆకుపాముల శివారులో గల గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశా లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ పోస్టులకు ఆసక్తి గల మహిళా అభ్యర్థులు ప్రాంతీయ సమన్వయాధికారి కార్యాల యంలో దరఖాస్తు ఫారం పొంది అర్హతల ధ్రువీక రణ జిరాక్స్ ప్రతులతో 25వ తేదీ సాయింత్రం ఐదు గంటల వరకు అందచేయాల్సి ఉంటుంద న్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి డిమో, ఇం టర్వ్యూ ఈనెల 28 ఉదయం 11గంటలకు ప్రాం తీయ సమన్వయాధికారి కార్యాలయంలో నిర్వ హించనున్నట్లు వివరించారు. అభ్యర్థులు సంబం ధిత సబ్జెక్టులో పీజీలో 55శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని తెలిపారు.

అభివృద్ధి పనులకు సహకరించాలి

భువనగిరి: పట్టణంలోని వివిధ వార్డుల్లో చేపడు తున్న అభివృద్ధి పనులకు మున్సిపల్ విపక్ష కౌన్సిలర్లు సహకరించాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. భువనగిరి పట్టణంలోని 21, 22, 23, 24, 25 వార్డుల్లో ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా 25వ వార్డులో బీజేపీ ఫ్లోలీడర్ మాయ దశరథతో పాటు బీజేపీ కౌన్సిలర్లు వచ్చి మాకు సమాచారం లేకుండా ఎలా పర్యటిస్తారని నిల దీశారు. అలాగే 21వ వార్డులో పర్యటిస్తుండగా కాం గ్రెస్ కౌన్సిలర్లు పర్యటనన్ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే, అధికార పక్షం, విపక్ష కౌన్సిలర్లు పరస్పర ఆరోపణలు చేసుకు న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి మాట్లా డుతూ ఎమ్మెల్యేగా ప్రజల ప్రతినిధులుగా వార్డుల్లో పర్యటించే అధికారం తమకు ఉంటుందని చెప్పారు. వార్డుల అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సమస్యలను తెలుసుకునేందుకు పర్యటిస్తున్నా న్నారు. పట్టణంలోని వార్డుల అభివృద్ధికి నిధులు ఖర్చు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఆంజనే యులు, కమిషనర్ నాగిరెడ్డి ఎమ్మెల్యే చేసే వార్డు పరిధిలోని కౌన్సిలర్లకు సమాచారం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కిష్టయ్య, బీఆర్‌ఎస్ పట్టణకమిటి అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కు మార్, ప్రతి పక్ష కౌన్సిలర్లు పోత్నక్ ప్రమోద్‌కుమా ర్, రత్నపురం బలరాం, విజయ్‌కుమార్, సుమ, రాకేష్, పడిగెల రేణుక, వెంకటేష్ బీసుకుంట్ల సత్య నారాయణ, నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న కౌన్సిలర్ దశరథ

ఉప సర్పంచ్ చెక్‌పవర్ తొలగించాలని తీర్మానం

మఠంపల్లి : మండలంలోని బక్కమంతులగూడెం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ చెక్ పవర్‌ను రద్దు చేయాలని కోరుతూ పాలకవర్గం బుధవారం ఏక గ్రీవ తీర్మానం చేసింది. ఈ సందర్భంగా సర్పంచ్ బేత విజయకుమారి వెంక ట్‌రెడ్డి, కార్యదర్శి మద్దులు వెంకటేశ్వర్లు స్థానిక విలేకరులతో మాట్లాడారు. కొంత కాలంగా గ్రామ ఉప సర్పంచ్ నాగలక్ష్మీసైదులు గౌడ్ పాలవర్గం ఆమో దించి చేపట్టిన పనులను ఎంబీల ప్రకారం పూర్తి చేసినప్పటికీ చెక్కులపై సం తకాలు చేయడం లేదని తెలిపారు. పరిపాలనలకు సహకరించడం లేదని అధికారులకు కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. దీంతో 8మంది వార్డు సభ్యులు ,సర్పంచ్, గ్రామస్తులతో కలిసి ఉపసర్పంచ్ చెక్‌పవర్ తొలగిం చాలని తీర్మానం చేసి ఉన్నతాధికారులకు పంఇంచనున్నట్లు తెలిపారు. అయితే ఉప సర్పంచ్‌కు అనుకూలంగా ఒక్క వార్డు సభ్యుడు కూడా లేక పోవడం గమనార్హం.

కారు అదుపుతప్పి మహిళ మృతి

- నిజామాబాద్ జిల్లాలో ఘటన
- మృతురాలు అనంతగిరి మండల వాసి

డిచ్‌పల్లి (నిజామాబాద్ రూరల్): నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) గ్రామంలోని చర్చి సమీపంలో బుధవారం తెల్లవారు జామున కారు అదుపుతప్పి డ్రెయినేజీలోకి దూసుకెళ్లిన ఘటనలో ఓ మహిళ అక్కడిక క్కడే మృతిచెందగా మరో ఇద్దరు గాయపడ్డారు. డిచ్‌పల్లి ఎస్సై కెగణేష్ తెలిపిన వివ రాలు ఇలా ఉన్నాయి. అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామానికి చెందిన పుచుకుల గోపాలకృష్ణ, మేనత్త గుండ జయలక్ష్మి(38), బాబాయి ఆనం దం సాంబశివరావుతో కలిసి మంగళవారం రాత్రి 10 గంటలకు సూర్యాపేట నుంచి నిజామాబాద్‌కు బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న కారును సాం బశివరావు నడుపుతున్నాడు. బుధవారం తెల్లవారుజామున సుమారు 5గంటలకు డిచ్‌పల్లి మం డలం ధర్మారం(బి) గ్రామం వద్ద సాంబశివరావు నిద్రమత్తులో ఉండ టం వల్ల కారు అదుపుతప్పి రోడ్డుప క్కన గల డ్రెయినేజీలోకి దూసుకె ళ్లింది. కారు ముందు ఉన్న బెలూన్లు తెరుచుకోవడంతో ముందు ఉన్న సాంబశివరావు, గోపాలకృష్ణ స్వల్ప గాయాలతో బయట పడ్డారు. కారు వెనక సీటులో పడుకున్న జయలక్ష్మి ప్రమాదం జరిగిన వెంటనే షాక్ గురికావడంతో మృతిచెందింది. మార్కెటింగ్ ఉద్యోగం చేసే గోపాలకృష్ణ, కొద్ది కాలం క్రితం నిర్మల్ జిల్లా లోహెస్రా మండ లం గడ్‌చాందాకు చెందిన యువతిని ప్రేమించి పెళ్లి చేసుకు న్నాడు. మూడు నెలల క్రితం ఆమె బిడ్డకు జన్మనిచ్చింది. తన భార్యాబిడ్డలను ఇంటికి తీసుకెళ్లేందుకు మేనత్త, బాబాయిలతో కలిసి గోపాలకృష్ణ నిజామాబాద్‌కు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గోపాలకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గణేష్ తెలిపారు.



డిచ్‌పల్లి మండలం ధర్మారం (బి) వద్ద డ్రైనేజీలోకి దూసుకెళ్లిన కారు



గుండ జయలక్ష్మి మృతదేహం

యూరియా బారులు



ఏపూరులో క్యూలైన్‌లో నిల్చున్న రైతులు

ఆత్మకూర్-ఎస్(సూర్యాపేట): సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలంలోని రైతులకు యూరియా కష్టాలు తప్పడంలేదు. వారం రోజుల నుంచి యూరియా కోసం ప్రదక్షిణలు చేస్తున్నారు. మండల వ్యాప్తంగా నాట్లు పెట్టిన పొలాలు పొట్ట దశకు వస్తుండడంతో యూరియా కోసం తిరుగుతున్నారు. కలెక్టర్ చొరవ తీసుకొని మండలానికి 80 మెట్రిక్ టన్నుల యూరియా పంపినా సరిపోకపోవడం తో గంటల కొద్దీ క్యూ లైన్లలో నిల్చొని వెనుదిరిగి పోతున్నారు. బుధవారం ఏపూరు, ఆత్మకూర్, నెమ్మికల్లు పీఏసీఎస్ కేంద్రాల్లో యూరియా అమ్మకాలు జరపగా కర్షకులు గంటల కొద్దీ ఎం డలో నిల్చొని వెనుదిరిగిపోయారు. అధికారులు స్పందించి డిమాండ్‌కు తగ్గట్టు యూరియా సర ఫరా చేయాలని వారు కోరుతున్నారు.